# అంగరంగ వైభవంగా ధనుర్మాసోత్సవాలు ప్రారంభం

హుజూర్‌నగర్, డిసెంబర్ 17 : పట్టణంలోని వేణుగోపాల సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఆదివారం ప్రాతః కాలంలో గోపూజతో ధనుర్మాసోత్సవాలు ప్రారంభించారు. సుప్రభాతం, విశ్వక్సేనారాధన, వాసుదేవ పుణ్యాహవచనం చేసి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. మండపంపై ఉభయ దేవేరులైన రుక్మిణీ, సత్యభామ సమేతుడైన వేణుగోపాల స్వామి వారిని అధిష్టింపజేశారు. గోదాదేవిని పట్టు వస్త్రాలు, తులసీ పూల మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈఓ కొండారెడ్డి, అర్చకులు నర్సింహాచార్యులు, భాస్కరాచార్యులు, శ్రీనివాసచార్యులు, సిబ్బంది సీత, శ్రీనివాస్, భక్తులు సైదులు, అశోక్, వెంకటేశ్వర్లు, పిచ్చమ్మ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌లో గోపూజ చేస్తున్న భక్తులు

మేళ్లచెర్వు : వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మేళ్లచెర్వు : మండలవ్యాప్తంగా పలు వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాసోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంతో పాటు రామాపురం, కందిబండ, రేవూరు గ్రామాల్లోని వైష్ణవ ఆలయాల్లో పాశురాన్ని భక్తులు పఠించారు. ఈ సందర్భంగా స్వామి వారి విగ్రహాలను అభిషేకాల అనంతరం పూలమాలలతో సుందరంగా అలంకరించారు. అనంతరం వ్రతాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వేదాంతం వరప్రసాదాచార్యులు, ఫణి కుమార్, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో..

గరిడేపల్లి : పానుగోడు వేణుగోపాల స్వామి ఆలయంలో..

హుజూర్‌నగర్ రూరల్ : ధనుర్మాసం సందర్భంగా మండలంలోని బూరుగడ్డలో గల ఆదివరహాలక్ష్మి నర్సింహ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం సుప్రభాత సేవ, ఆరాధన, గోదా అమ్మవారికి అభిషేకం, అష్టోత్తర, శత నామావళి, గోత్రనామాలు, సేవాకాలం, మంగళ శాసనం, ఆలయ ప్రాంగణంలో పల్లకి సేవ చేసి భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, అర్చకులు శ్రీనివాసాచార్యులు, హరీశ్‌కుమాచార్యులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాలను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు రాగా అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. దీనిలో భాగంగా పాశుర పఠనం, మంగళశాసన కార్యక్రమాలు చేపట్టారు.

## నల్లగొండ కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. కర్ణన్‌ను రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ డైరెక్టర్‌గా బదిలీ చేసింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు జరిగిన బదిలీల్లో భాగంగా వినయ్ కృష్ణారెడ్డి స్థానంలో జిల్లా కలెక్టర్‌గా కర్ణన్ వచ్చారు. జూలై 26న కలెక్టర్‌గా కర్ణన్ బాధ్యతలు చేపట్టారు. నాలుగున్నర నెలల కాలంలో పూర్తి స్థాయిలో ఎన్నికల నిర్వహణపైనే దృష్టి సారించారు. రాష్ట్రంలోనే పెద్ద జిల్లాగా ఆరు నియోజకవర్గాలు ఉన్నా ఎక్కడా ఇబ్బందులేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా కర్ణన్ సక్సెస్ అయ్యారు. ఇప్పుడిప్పుడే పాలనపై దృష్టి సారిస్తున్న తరుణంలో కర్ణన్‌ను బదిలీచేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నల్లగొండ కలెక్టర్‌గా కర్ణన్ స్థానంలో ఆదివారం రాత్రి వరకు ఇంకా ఎవరినీ ప్రభుత్వం నియమించలేదు.

మట్టపల్లిలో గరుడ వాహన సేవను నిర్వహిస్తున్న అర్చకులు

## వైభవంగా నారసింహుడి గరుడ వాహన సేవ

మఠంపల్లి, డిసెంబర్ 17 : మట్టపల్లి లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో నిత్య కల్యాణం, గరుఢ సేవ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. కార్యక్రమంలో తుమాటి శ్రీనివాసాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయచార్యులు, పద్మనాభాచార్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు

## కల్మల్‌చెర్వు వాసికి అంతర్జాతీయ సేవారత్న అవార్డు

పగడాల శ్రీనివాస్‌కు అవార్డు అందిస్తున్న నిర్వాహకులు

గరిడేపల్లి, డిసెంబర్ 17 : ఏపీ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెంలో గల బుద్ధాల కన్వెన్షన్ హాల్‌లో శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, కన్వీనర్ కొల్లి రమాదేవి నుంచి అంతర్జాతీయ సేవా రత్న అవార్డు అందుకున్నట్లు మండలంలోని కల్మల్‌చెర్వు గ్రామానికి చెందిన పగడాల శ్రీనివాస్ ఆదివారం విలేకరులకు తెలిపారు. తాను చేసిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. శ్రీనివాస్ గతంలో రెండు జాతీయ అవార్డులు, డాక్టరేట్ సాధించడంతో పాటు అంతర్జాతీయ అవార్డును అందుకోవడంపై కుటుంబసభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్న పట్టణ సీఐ రాము

## టాలెంట్ టెస్టులతో విద్యార్థుల్లో పోటీతత్వం పెంపు

● కోదాడ పట్టణ సీఐ రాము

కోదాడ టౌన్, డిసెంబర్ 17 : పాఠశాల స్థాయిలో విద్యార్థుల్లో పోటీతత్వం పెంపునకు టాలెంట్ టెస్టులు దోహదపడుతాయని కోదాడ పట్టణ సీఐ రాము అన్నారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆదివారం నిర్వహించిన టాలెంట్ టెస్ట్ ప్రశ్నాపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలా రాయాలనే అంశంపై అవగాహనకు ఇలాంటి టాలెంట్ టెస్టులు ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు మేకల శ్రీనివాస్‌రావు, కళాశాల చైర్మన్ రాజేశ్, సహాయ కార్యదర్శి చేపూరి కొండలు, నాయకులు మామిడి రామారావు, తమ్మనబోయిన నరేశ్, మనోహర్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ఘనంగా శివలింగ ధ్వజస్తంభ ప్రతిష్ఠ

చిలుకూరు, డిసెంబర్ 17 : మండలంలోని జెర్రిపోతులగూడెం గ్రామంలో శివలింగం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

చిలుకూరు : ధ్వజస్తంభ వేడుకల్లో పాల్గొన్న భక్తులు

## అయోధ్య రామ మందిరం నుంచి అక్షింతలు

నడిగూడెం, డిసెంబర్ 17 : అయోధ్య రామ జన్మభూమి నుంచి వచ్చిన అక్షింతలను నడిగూడెం వీరాంజనేయ స్వామి ఆలయం నుంచి షిర్డీ సాయిబాబా మందిరం వరకు రామభక్తులు ఆదివారం రాత్రి ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా అక్షింతలను అన్ని గ్రామాల్లో పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పూజారి రాజశేఖర్‌శర్మ, రామభక్తులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం కార్మికులకు వరం

కోదాడ రూరల్, డిసెంబర్ 17 : ఉచిత వైద్య శిబిరాలు పేద కార్మికులకు వరమని సీఎస్‌సీ జిల్లా కోఆర్డినేటర్ తారిక్ అన్నారు. కోదాడ జడ్పీహెచ్‌ఎస్‌లోని మేకల అభినవ్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ఏఐటీయూసీ నాయకులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లేబర్ కార్డు ఉన్న కార్మికులకు పలు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మేకల శ్రీనివాస్‌రావు, ఎస్‌కే. లతీఫ్, గుంజ నాగరాజు, ఎస్‌కే.జానీ, మల్లయ్య, నాగుల్‌మీరా పాల్గొన్నారు.

## ప్రతి పల్లెటూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి

మునగాల, డిసెంబర్ 17 : ప్రతి పల్లెటూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు అన్నారు. మండలంలోని కొక్కిరేణి గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం లేక మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున తక్షణమే ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నందిగామ సైదులు, రావులపెంట వెంకన్న, ఉప సర్పంచ్ రావుల పెంట బ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడిగొండ శంభయ్య, వట్టెపు చిన్న సైదులు, ములకపల్లి సైదులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని ప్రతి గ్రామానికీ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థి ఉద్యమ నాయకుడు బెల్లంకొండ నవీన్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గ్రామాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున వెంటనే సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహం అందజేత

మోతె, డిసెంబర్ 17 : మండలంలోని విభలాపురం గ్రామంలోని అయ్యప్ప స్వాములకు కూసుమంచి మండలం భగత్‌వీడు గ్రామానికి చెందిన పడిశాల శ్రీను 12కేజీల అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అందించారు. అయ్యప్ప స్వామి విగ్రహాన్ని అందించిన శ్రీనును మాలధారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వాములు నారాయణరెడ్డి, కంకణాల శ్రీను, వేముల కృష్ణస్వామి, ఏపూరి మహేష్ పాల్గొన్నారు.

## బాణాల వెంకట్‌రెడ్డికి ఘన నివాళి

చిలుకూరు, డిసెంబర్ 17 : కోదాడ ప్రాంతానికి చెందిన వాగ్దేవి, రేస్ కళాశాల ఫౌండర్ బాణాల వెంకట్‌రెడ్డి వర్ధంతిని మండలంలోని నారాయణపురంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంచి విద్యావేత్తగా వెంకట్‌రెడ్డి చిరస్మరణీయుడని కొనియాడారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం
సల్లగొండ : 9182777626 | సల్లగొండ : 9182777635 | దేవరకొండ : 918277763
హుజూర్‌నగర్ : 9182777059 | సూర్యాపేట : 9182777630 | ఉమ్మడి : 918277763
మిర్యాలగూడ : 9182777059 | భువనగిరి : 9182777196 | తుంగతుర్తి : 918277763